రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లో కూరగాయల ధరల వివరాలు.. కిలోల్లో.. టమోటా రూ.43, వంకాయ రూ.23, బెండ రూ.50, పచ్చిమిర్చి రూ.55, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.43, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.13, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.28, మునగ రూ.28, కందగడ్డ రూ.35, బీట్‌రూట్ రూ.28, కీర రూ.23, బీన్స్ రూ.75, క్యాప్సికమ్ రూ.55. ఈరోజు గురువారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలోని నల్ల పోచమ్మ అమ్మవారిని బుధవారం ఎల్‌బీనగర్ వైఎస్‌ఆర్‌సీపీ నేతలు ఎడ్ల వాసుదేవరెడ్డి, గుర్బాన్ సుమన్‌గౌడ్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేవారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు విశ్వనాథ్‌గౌడ్, సభ్యులు చేగోని నాగేందర్‌గౌడ్ వారిని శాలువలతో ఘనంగా సన్మానించగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్‌గౌడ్, పవన్, బింటురెడ్డి, కార్తీక్, రమేష్, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీవాసలు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం డివిజన్ పరిధిలోని చింతలకుంట కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన ఇన్‌స్పెక్టర్



లింగోజిగూడ: నాగోలు పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ మహ్మద్ మక్బుల్ జానీ బుధవారం భాధ్యతలు తీసుకున్నారు.ఇప్పటి వరకు ఉన్న సూర్యనాయక్ బదిలీ చేసి ఆయన స్థానంలో మక్బుల్ జానీ నియమించారు. మక్బుల్ జానీ గతంలో సైబర్ క్రైంలో పని చేశారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్

లింగోజిగూడ: అభివృద్ధి పనుల నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా పటిష్టంగా నిర్మాణం జరగాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు.డివిజన్ పరిధిలోని శివమ్మ నగర్‌లో బుధవారం కార్పొరేటర్ నూతన కమ్యూనిటి హాల్ నిర్మాణానికి కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ షరీఫ్, కాలనీ అధ్యక్షులు రవినాయక్ పాల్గొన్నారు.

సాగర్‌రోడ్డుపై సర్వీస్‌రోడ్డును ఆక్రమించుకుని ఇటుకలు పెట్టి వ్యాపారం చేస్తున్న దృశ్యం



సర్వీస్‌రోడ్డును ఆక్రమించి ఇలా వ్యాపారం..



మాయమవుతున్న సర్వీసు రోడ్డు

సర్వీస్ రోడ్డును ఆక్రమించి యథేచ్ఛగా వ్యాపారాలు

హస్తినాపురం: నాగార్జున సాగర్ జాతీయరహదారిపై హస్తినాపురం చౌరస్తా దగ్గర సర్వీస్ రోడ్డును ఆక్రమించి అనధికారికంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ జాతీయ రహదారి పై హస్తినాపురం సిగ్నల్ దగ్గర పక్కన ఉన్న సర్వీస్‌రోడ్డును కబ్జాచేసి అధికారుల అండదండలతో ఒకవైపు బిల్డింగ్ మెటీరియల్ ససరఫరా వ్యాపారం చేస్తుండగా మరోవైపు సర్వీస్‌రోడ్డును ఆక్రమించుకుని లాన్‌ను ఏర్పాటు చేసి సర్వీస్‌రోడ్డు ఆనవాళ్లు లేకుండా చేస్తున్నా ఎల్‌బీనగర్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్‌బీనగర్ టౌన్‌ప్లానింగ్ అధికారుల అండదండలతో బహిరంగంగా సర్వీస్‌రోడ్డును కబ్జాచేసి సర్వీస్ రోడ్డు ఆనవాల్లు లేకుండా చేస్తున్నారని దీంతో ప్రతినిత్యం వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులుపడుతున్నారని దీంతో ట్రాఫిక్ స్థంబించిపోతోందని అయినా ఈ సమస్య గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యకం చేస్తున్నారు. హస్తినాపురం డివిజన్ లోని చాలా ప్రాంతాలలోని ప్రధాన రహదారులపై ఒకవైపు రోడ్లను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తుండగా మరోవైపు అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడతున్నారని ఎలాంటి అనుమతులు లేకుండా నాగార్జున సాగర్‌రహదారిపై బహుళ అంతస్తులు నిర్మిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆయాప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

జీహెచ్‌ఎంసీ అధికారులకు లేఖ రాశాం



నాగార్జున సాగర్ రహదారిపై హస్తినాపురం సిగ్నల్‌దగ్గర సర్వీస్ రోడ్డును ఆక్రమించి బిల్డింగ్ మెటీరియల్ సప్లై వ్యాపారం చేస్తున్నారని, సర్వీస్‌రోడ్డు ఆనవాల్లు లేకుండా సర్వీస్‌రోడ్డుపై లాన్‌లు ఏర్పాటు చేసిన విషయాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులకు లేఖ రాశాము. సర్వీస్‌రోడ్ల ఆక్రమణలను తొలగించాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీ అధికారులదే .మేము వారికి సహకరించి ఆక్రమణలను తొలగిస్తాం. ఆక్రమణలతో హస్తినాపురం సిగ్నల్ దగ్గర ట్రాఫిక్ సమస్య ఉన్న మాట వాస్తవమేనని జీహెచ్‌ఎంసీ అధికారుల కోఆర్డినేషన్ తో సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటాము.

– భూపతి గట్టుమల్లు
వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

కాలనీ అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న స్థానికులు

ఎల్‌బీనగర్: కాలనీ అభివృద్ధే తన ధ్యేయం అని, కాలనీలో మౌళిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. కాలనీలో ఓపెన్ జిమ్ మంజూరు, పార్కు ఏర్పాటు, సాయిబాబా గుడి నుంచి శివాలయం వరక సీసీ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసిన సందర్భంగా కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు అధ్వర్యంలో బుధవారం బీఎస్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి,అనిల్‌కుమార్‌చౌదరి, లక్కరాజు ప్రశాంత్ ముద్దగొని సుమన్‌గౌడ్,సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నాం



ఎల్‌ఐసీ కాలనీ పార్కులో పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి

సైదాబాద్: డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీల్లోని పార్కుల సందరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం సైదాబాద్ ఎల్‌ఐసీ కాలనీ పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ హార్టీకల్చర్ అధికారులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా కాలనీల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. పచ్చదనం పెంపొందించటం, నూతన లాన్‌లు ఏర్పాటు చేయటం, వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం, చిన్నారుల కోసం ఆట పరికరాల ఏర్పాటు వలన పార్కుల్లో ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో హార్టీకల్చర్ మేనేజర్ కిరణ్‌కుమార్, సూపరవైజర్లు రవి, మహేష్, కాలనీవాసులు అనురాధ, అరుంధతి, మధు కుమార్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్‌కు 20శాతం సీట్లు కేటాయించాలి

మన్సూరాబాద్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్‌కు 20 శాతం సీట్లు కేటాయించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌లను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో యూత్ కాంగ్రెస్ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు.



మీనాక్షి నటరాజన్‌కు వినతిపత్రం అందజేస్తున్న జక్కిడి శివచరణ్‌రెడ్డి

కమ్యూనిటీహాల్ ప్రారంభం

ఎల్‌బీనగర్: ప్రతి కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎస్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీలో కమ్యూనిటీహాల్ బుధవారం కార్పొరేటర్ లచ్చిరెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్స్‌ను ఏర్పాటు చేయడంతో కాలనీ సమస్యలను చర్చించుకునే అవకాశం ఉందని దీంతో కాలనీలో అభివృద్ధి పనులను శరవేగంగా చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జలందర్‌రెడ్డి, నాయకులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్ అనిల్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి

సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయి



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: డివిజన్‌లో దశాబ్దలుగా ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని జీహెచ్‌ఎంసీ కాగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని బృందవన్ కాలనీలో రూ.21లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, రోడ్డు నెం 10లో నిర్మించిన రోడ్డును బుధవారం రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృందవన్ కాలనీలో అన్ని రోడ్లన్నీ నూతనంగా నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఛత్రపతి రావు, నాయకులు మిర్చి టింకు, నరేష్‌కుమార్, అశోక్, శ్రీధర్‌గౌడ్, ఉమేష్, శ్రీనాథ్‌రావు పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి

మీర్‌పేట: విద్యార్థులు సోషల్ మీడియాతో పాటు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మీర్‌పేట ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మీర్‌పేట పోలీసు సిబ్బంది మహిళా అభివృద్ధి, సాధికార కేంద్రం (సీడీఈడబ్ల్యూ) ఆధ్వర్యంలో బుధవారం మీర్‌పేట జూనియర్ కళాశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోలీసులు అందిస్తున్న సేవలు, కుటుంబ న్యాయ సలహా కేంద్రం అందిస్తున్న సేవలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెట్టింగ్ యాప్స్‌తో కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు, పరిష్కార మార్గాలు, బాల్య వివాహాలు, ప్రేమలు, మోసాలు తదితర అంశాలపై విద్యార్థులకు జాగృతి కళాజాత బృందం వారు పాటల రూపంలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, పాఠశాల హెచ్‌ఎం కాంతారావు, ఏఎస్‌ఐ సుజాత, కౌన్సెలింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి

వాకింగ్ ట్రాక్‌ను పునరుద్ధరిస్తాం

రామంతాపూర్ : చిన్న చెరువు కట్టపై ఇరువైపులా విపరీతంగా పెరిగిన చెట్లకొమ్మలతో ఉదయం, సాయంత్రం పూట నడకకు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని వాకర్స్ ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి హార్టికల్చర్ జీహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం అందించి వాకింగ్‌ట్రాక్ అడ్డంగా పెరిగిన పిచ్చి మొక్కలు చెట్ల కొమ్మలను తొలగింపజేశారు. ఆమె మాట్లాడుతూ.. చీకటి పడిందంటే చాలు వాకింగ్ ట్రాక్ చిన్న చెరువు ప్రాంగణంలో కొంతమంది పోకిరీలు అడ్డాగా చేసుకుని గంజాయి మద్యం, ఇతర మత్తు పదార్థాలు సేవించి వాకింగ్‌కు వచ్చేవారిని వేధిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రాత్రులు చెరువుకట్టపై పర్యవేక్షణకు పోలీసులు నియమించాలని ఉన్నత పోలీసు అధికారులను కోరతామన్నారు. వాకింగ్ ట్రాక్ సుందరీకరణ పనులు మూడ్రోజుల పాటు కొనసాగుతాయని ఆమె పేర్కొన్నారు. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



రాజరాజేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ తదితరులు

మహేశ్వరం: మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నామన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి మరింత శక్తి సామర్థ్యాలు అందించాలని, త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందాలని వేడుకున్నారు. అంతకుముందు ఆలయంలో శివలింగానికి రుద్రాభిషేకం, అభిషేకం, హారతి, కుంకుమార్చన, పుష్పలంకరణ నిర్వహించారు. ఆలయ పూజారులు కేఎల్లార్‌ను ఘనంగా సన్మానించి ఫొటోను బహూకరించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణానాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, ఆలయ చైర్మన్ అల్లె కుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెళ్లి కానుకను రూ. 2లక్షలకు పెంచాలి

చాదర్‌ఘాట్: భార్యాభర్తలు ఇద్దరు వికలాంగులైన వారి పెళ్లి కానుకగా ప్రభుత్వము అందిస్తున్న రూ. లక్ష ప్రోత్సాహకాన్ని రూ. 2లక్షలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు తుడుం రాజేందర్ కోరారు. బుధవారం మలక్‌పేటలోని సంక్షేమ కార్యాలయంలో మాట్లాడుతూ భారాభర్తలిద్దరూ వికలాంగులైన కుటుంబాలు పెళ్లి అనంతరము అనేక ఆర్థిక కష్టాలు పడుతున్నారని ఇలాంటి పరిస్థితులలో ప్రోత్సహకాన్ని రెండు లక్షలకు పెంచితే వారికి ఆర్థిక భద్రత కలుగుతుందని అన్నారు. విషయంపై డైరెక్రట్ శైలజ, చైర్మన్ చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్లు, అధికారులు

మలక్‌పేట: పంజేషాహలోని క్యాంపు కార్యాలయంలో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల బుధవారం కార్పొరేటర్లు, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడారు. డివిజన్ల వారిగా ఉన్న పెండింగ్ పనులపై చర్చించారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. సమావేశంలో మజ్లీస్ కార్పొరేటర్లు సయ్యద్ మినాజుద్దీన్, సలామ్ షాహిద్, ఏఈలు వెంకన్న పాల్గొన్నారు.

నియామకం

బోడుప్పల్: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా బోడుప్పల్‌కు చెందిన గోనె శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



వనస్థలిపురం: పేద విద్యార్థుల చదువుకోసం వాసవి క్లబ్‌లు చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనియాడదగినవని వనస్థలిపురంలోని ఆదిత్య ఐఐటీ కాన్సెప్ట్ పాఠశాల చైర్మన్ డా.సుధాకర్ అన్నారు. వాసవి వనిత ప్రశాంత్‌నగర్ క్లబ్ ఆధ్వర్యంలో సుదర్శన్ దంపతులు ఆదిత్య కాన్సెప్ట్ పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థుల చదువుకోసం రూ. 1,20,000 పాఠశాల యాజమాన్యానికి విరాళంగా అందజేశారు. అలాగే పేద విద్యార్థులకు రూ. 21 వేలు విలువచేసే అకాడమిక్, ప్రైవేటు పుస్తకాల కిట్‌లను వారు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ సరిత పాల్గొన్నారు.

‘గృహ నిర్బంధం సరైంది కాదు’



చార్మినార్: బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ గుడికి వెళ్లకుండా మీర్ చౌక్ పోలీసులు బుధవారం ఉదయం తనను హౌజ్ అరెస్టు చేశారని రాష్ట బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా పెద్దమ్మ గుడి వద్ద నిరసనకు పార్టీ పిలుపునివ్వడంతో అక్కడికి వెళ్లే ప్రయత్నం చేసిన తనను మీర్ చౌక్ పోలీసులు అక్రమంగా గృహ నిర్బంధం చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతోందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ గట్టిగా బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

బీసీ బిల్లుపై తిరగబడాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్‌రెడ్డి

బడంగ్‌పేట్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ బిల్లుపై బీసీ వర్గాలు తిరగబడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. బడంగ్‌పేట్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల బిల్లు పేరుతో ముస్లింలకు మేలు చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్నారన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీలకు 34 శాతం ఉండేవన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి విధానాలతో 10 శాతం రిజర్వేషన్ ముస్లింలకు ఇవ్వబోతుందన్నారు. బీసీల పేరుతో ముస్లింలు రాజకీయంగా లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. బీసీ సంఘాలు దీన్ని గుర్తించాలన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఈ దేశానికి ప్రధానిగా ఉన్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు బీసీలను పట్టించుకోలేదని ఆరోపించాడు. బీసీ రిజర్వేషన్లు తీసుకొస్తున్నాం అని కాంగ్రెస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తూ బీజేపీపై బట్టకాల్చి మీద వేద్దామని చూస్తున్నారని, అది మాత్రం జరగబోదన్నారు. బీసీ సామాజిక వర్గాలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ చూస్తోంన్నారు. ఇది కేవలం బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న కుట్ర అన్నారు. ఓబీసీ వర్గాలు అర్థం చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రయత్నాల్లో భాగమే బీసీ బిల్లు అన్ని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వొద్దని ఈ సందర్భంగా కోరారు.

అభివృద్ధి పనులకు బ్రేక్

- వర్షం కారణంగా నిలిచిన రోడ్డు విస్తరణ పనులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- త్వరితగతిన పనులు పూర్తి చేయాలని డిమాండ్



బాలాపూర్-ఆర్‌సీఐ మార్గం

బడంగ్‌పేట్: ఇటీవల కురిసిన వర్షాలకు ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారాయి. పలు చోట్ల ఛిద్రమై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో అధికారులు పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుండగానే వర్షాలు రావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.

రాకపోకలకు ఇబ్బందులు

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ నుంచి గాంధీనగర్ వరకు రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించారు. గ్రీన్‌హోమ్స్ కాలనీ నుంచి నాదర్‌గుల్ వరకు రోడ్డు నిర్మాణానికి గాను కంకర పరిచారు. అనంతరం వర్షాల రాకతో పనులు నిలిచిపోయాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వారు ఇబ్బందులు పడుతున్నారు. బడంగ్‌పేట-బాలాపూర్ ఆర్‌సీఐ రహదారి సైతం గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. జేసీబీలతో రోడ్డును చదును చేసి కంకర పరిచారు. పక్షం రోజులుగా పనులు ఆగిపోవడంతో అటుగా వెళ్లే ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. కాగా ఇప్పటికే మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అధికారులతో సమావేశమేవ రోడ్డు పనుల్లో వేగం పెంచాలని చెప్పారు. అయినప్పటికీ వారిలో నిర్లక్ష్యం వీడలేదంటూ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులను వేగిరం చేయాలని కోరుతున్నారు.

రెండు రోజుల్లో ప్రారంభం



పదిరోజులుగా వర్షాలు కురుస్తుండడంతో పనులు నిలిపివేశాం. రెండు రోజుల్లో పనులు మొదలు పెడతాం. వర్షంలో రోడ్డు వేస్తే కొట్టుకుపోతుంది. కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్నాం. పనుల్లో వేగిరం పెంచి ఇబ్బందులు తీర్చుతాం.

– పి.సరస్వతి, కమిషనర్